వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 05 | సంచిక : 038 | పేజీలు : 07 | వెల: రూ.5/-
శనివారం
జనవరి 17, 2026
www.epaper.warangalvoice.net|www.warangalvoice.net

## మేడారంలో కేబినెట్ కొలువు..




- రేపే చారిత్రాత్మక సమావేశం
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క
- హెలిపాడ్, టెంట్ సిటీ సిద్ధం..
- రాత్రి మేడారంలోనే సీఎం బస




# మున్సిపల్ నగారా

ఉమ్మడి వరంగల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. రిజర్వేషన్ల ప్రకటనతో ఇన్నాళ్లూ కొనసాగిన ఉత్కంఠకు తెరపడటమే కాకుండా, రాజకీయ వ్యూహప్రతివ్యూహాలకు వేదిక సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 13 మున్సిపాలిటీల రిజర్వేషన్లను ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేయడంతో రాజకీయ సందడి ఒక్కసారిగా పెరిగింది. ప్రధానంగా గ్రేటర్ వరంగల్ (జీడబ్ల్యూఎంసీ) మేయర్ స్థానం 'జనరల్' కేటగిరీకి దక్కడంతో హేమాహేమీలు రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు, ఈసారి రిజర్వేషన్లలో మహిళలకు పెద్దపీట వేయడం విశేషం. - వరంగల్ వాయిస్, వరంగల్

**ఖరారైన రిజర్వేషన్లు**

- ఉమ్మడి జిల్లాలో మారిన రాజకీయ సమీకరణాలు
- 13 మున్సిపాలిటీల జాబితా
- గ్రేటర్ వరంగల్ 'జనరల్'..
- ఆశావాహుల్లో పెరిగిన జోష్
- మహిళలకు పెద్దపీట



## జనగామ కలెక్టర్‌కు ఫొటో ఫ్రేమ్ అందజేత

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని 'వరంగల్ వాయిస్' దినపత్రిక ఎడిటర్ గడ్డం కేశవమూర్తి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, ఇటీవల వరంగల్ వాయిస్ పత్రికలో కలెక్టర్ పాలన, ప్రజాహిత కార్యక్రమాలపై ప్రచురితమైన ప్రత్యేక కథనానికి సంబంధించిన ఫొటో ఫ్రేమ్‌ను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పత్రికా ఎడిటర్ కేశవమూర్తి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను, ప్రభుత్వ పథకాల అమలులో కలెక్టర్ తీసుకుంటున్న చొరవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ రిపోర్టర్ ఉస్నగిరి శ్రీకాంత్ పాల్గొన్నారు. - వరంగల్ వాయిస్, జనగామ

## క్యాలెండర్ ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ** : వరంగల్ వాయిస్ దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్ ) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో 'వరంగల్ వాయిస్' ముందుండాలని ఆకాంక్షించారు.ఆకర్షణీయమైన డిజైన్లతో, పండగలు, సెలవు దినాల సమాచారంతో రూపొందించిన ఈ క్యాలెండర్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తికి అభినందనలు తెలిపారు.

